నేటి దినపత్రిక
# సూర్య
17వ వసంతంలోకి
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 28 ఏప్రిల్ 2024 పేజీలు 8

## అవినీతి పాలన సాగించిన వైసీపీని ప్రజలు తరిమి కొట్టాలి

**ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య**

నందిగామ, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:గడిచిన ఐదేళ్లలో అవినీతి పాలన సాగించి న వైసీపీని ప్రజలు ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని టీడీపీ కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య పిలుపు



నిచ్చారు. శనివారం నందిగామ పట్టణంలో ఎని మిదో వార్డులో ఎన్నిక ల ప్రచారం నిర్వహిం చారు. స్థానిక ప్రజలు సౌమ్యకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. తర్వాత తంగిరాల ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే తనను, ఎంపీగా కేశినేని శివనాథ్ (చిన్ని)ని గెలిపించాలని కోరారు.సూపర్ సిక్స్ పథకాల గు రించి వివరించి చంద్రబాబు సీఎం కాగానే వాటిని అమలు చేస్తారని తెలిపారు. ఏ వార్డులో చూసినా తాగునీటి ఎద్దడి, పారిశుద్ధ్య లోపం తీవ్రంగా ఉందన్నారు. తాగునీటి కోసం ప్రజలు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా తరువాయి 2లో..

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్
# కుటుంబ సభ్యులు ప్రచారం

విజయవాడ తూర్పు,మేజర్న్యూస్:శనివారం ఉదయం ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్,బావడ పేట,వరమహాలక్ష్మీ రోడ్ ప్రాంతాలలో దేవినేని సుధీర గారు,20వ డివిజన్,మంటాడవారి స్ట్రీట్,స్పార్క్ హోటల్ రోడ్ ప్రాంతాలలో దేవినేని క్రాంతి గారు మరియు కేశినేని హైమ గారు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసుకొంటూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ మెరకనపల్లి మాధురి,20వ డివిజన్ అధ్యక్షులు బాషా,వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ సుభాని మరియు డివిజన్ అధ్యక్షులు,వైసీపీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



### పేదల సంక్షేమంతో కూడిన అభివృద్ధి
# 'చంద్రబాబు' కే సాధ్యం

- **మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్.**
- **రెడ్డిగూడెం మండలంలోని కుదపలో ఎన్నికల ప్రచారం.**
- **మండుటెండలో ప్రజలకోసం కష్టపడుతున్న కృష్ణప్రసాదు**

మైలవరం,మేజర్న్యూస్:ధరలు పెంచి దోచుకుని పేదలకు సంక్షేమ పథకాలను అమలుజేయడం కాదని, పేదల సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమని, పేదలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందగలమే ఎన్డీఏ మహాకూటమి లక్ష్యమని మైలవరం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.రెడ్డిగూడెం మండలంలోని కుదపలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మండుటెండలో ఆయన ప్రచారం కొనసాగింది.ఈసందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి విజయం సాధిస్తుందన్నారు. అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. అభివృద్ధితో కూడిన సంక్షేమం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చెరువులను రిజర్వాయర్లుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కార్యాలయంలో ఎన్నోసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రయోజనం లేదన్నారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే ఈ ప్రాంతంలో ఏడాదికి రెండు పంటలు పండించడానికి పుష్కలంగా సాగునీరు లభించేదన్నారు.ఐదేళ్లలో ఒక రూపాయి కూడా ఈ పథకానికి నిధులు విడుదల చేయలేదన్నారు. మైలవరం ప్రాంతంపై సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ఎందుకింత కక్ష కట్టారని ప్రశ్నించారు.అమరావతిని సర్వనాశనం చేయడం వల్ల ముఖ్యంగా మన మైలవరం నియోజకవర్గ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, ప్రధాని మోదీ గారు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. బటన్ నొక్కుతున్నా ఎన్నో పథకాల సొమ్ము పేదల



ఖాతాల్లో జమ కావడం లేదన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులకు వైసీపీ ప్రభుత్వంలో విలువ లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.వాలంటీర్లకు రూ.10 వేలు, పింఛన్లు రూ4,000లు, దివ్యాంగులకు పెన్షన్ రూ.6000లు, రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ.1500లు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3000ల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం- ఒకో బిడ్డకు రూ.15000లు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా రూ.20 వేలు, ఉద్యోగాలు కల్పన, మెగా డీఎస్సీ తదితర పథకాల గు రించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం: తాతయ్య

పెనుగంచిప్రోలు, ఏప్రిల్27,మేజర్న్యూస్: ముచ్చింతాల గ్రామంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందించేందుకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18-



నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500,ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు, యువగళం ద్వారా యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి 20 లక్షల ఉద్యోగాల భర్తీ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు,పూర్ టు రిచ్ తో పేదల్ని ధనికులు గా చేసేందుకు చంద్రబాబు తీసుకు వచ్చిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు.నాడు తెలుగుదేశంపార్టీ హయంలో చంద్రబాబు నాయుడు అంతర్గత సిమెంట్ రోడ్లన్నీ పూర్తి చేయడం జరిగిందని అన్నారు.2024 ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని,అధికారంలోకి రాకముందు పేదలను ఆదుకుంటామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు.

రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించారన్నారు, యువతకు ఉపాధిలేక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు.వైకాపా అధికారం చేపట్టిన నాటినుంచి ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని,టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.నాడు అభివృద్ధి సంక్షేమం రెండింటిని తరువాయి 2లో..

# వైసీపీలో చేరిన కరిసే మధు

**పార్టీ మారిన జై భీమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కలిసే మధు**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: జై భీమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కరిసే మధు రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు, వైసిపి పార్టీ శాసనసభ అభ్యర్థి సామినేని ఉదయభాను, వారి తనయులు యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ఆధ్వర్యం లో వైసీపీ పార్టీలో చేరారు. వారికి ఉదయభాను పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కరిసే మధు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే ఏకైక నాయకుడు సామినేని ఉదయభాను మాత్రమేనని, ఇప్పటికే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరానని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఉదయభాను గెలుపుకి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 28
ఏప్రిల్ 2024

## తాతయ్యను గెలిపిస్తే తాగునీటి కష్టాలు తీరుతాయి

### రామలక్ష్మి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 27, పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన కృష్ణా జలాలను తీసుకువచ్చిన జగ్గయ్యపేట నియో జకవర్గ తెలుగుదేశం కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాత య్యా) ను మరోసారి గెలిపించాలని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి కోరారు. ఆమె శనివారం 10- 11 వార్డుల పరిధిలోని 50, 51 బూత్ లలో ఇంటింటి ప్రచారాన్ని మాజీ కౌన్సిలర్ కొర్రకూటి



సైదులు, వార్డు టిడిపి ఇన్చార్జి కొర్రకూటి వెంకటేశ్వరరావు (బొబ్బిలి)లతో కలిసి నిర్వహించారు. పురపాలక సంఘం పట్టణ ప్రాంత వాసులకు కృష్ణా జలాల పంపిణీ లో విఫలమైందని, జగ్గయ్యపేట చరిత్రలో ప్రజలు ఏనాడు ఇంత తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోలేదని ఆమె తెలిపారు. ఈసారి తాతయ్యను గెలిపిస్తే పురాతన పైపు లైను ప్రక్షాళన చేసి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయిస్తారని పట్టణానికి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## వేసవి దాహార్తిని తీర్చుటకై మజ్జిగ పంపిణీ

గన్నవరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:శనివారం ఉదయం 11 గంటలకు కందగడ్డల వెంకటేశ్వరావు 3వ వర్ధంతి సందర్భంగా కందగడ్డల కృష్ణారావు, మాధవి లక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వరలక్ష్మి మెటల్ స్టోర్స్ దగ్గర మజ్జిగ పంపిణీ, అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ప్రార్థన మందిరం, వాసవి క్లబ్ గన్నవరం మిత్ర వారి ఆధ్వర్యంలో వేసవి దాహార్తిని తీర్చుటకై మజ్జిగ పంపిణీ సేవా దాతల సహకారంతో చేయుచున్నామని కమిటీ సభ్యులు తెలియజేసినారు.
















(మొదటిపేజీ తరువాయి)

## వైసీపీని ప్రజలు తరిమి కొట్టాలి

ఉన్నాయన్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని మండిపడ్డారు. అవినీతి వైసీపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు మొండితోక వసూల్ బ్రదర్స్ కు దోచుకోవడం దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ ఈ



నియోజకవర్గ సమస్యలపై కొంచెం కూడా అవగాహన లేదన్నారు. అశాంతిని నెలకొల్పే పరిస్థితులు తీసుకురావాలని చూస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం

సమన్వయ పరచుకుంటూ పరిపాలన సాగించిన పరిపాలనాదక్షులు చంద్రబాబు అని గుర్తు చేశారు.వైకాపా వైఫల్యాలను ప్రతీ కార్యకర్త ఇంటింటికి చేరవేయలన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ పునర్నించుకోవడం కోసం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి మకావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ల లక్ష్మణరావు, తాళ్లూరు ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు కల్లూరి శ్రీవాణి, జనసేన నాయకులు దుడ్ల వినయ్,నలజాల రాజు, పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వరరావు, కొమ్మినేని సత్యనారాయణ, మన్నె రమేష్, నలజాల భార్గవ్, జడ గంగరాజు, కొమ్ము శ్రీనివాసరావు, కనకపుడి బాబురావు, నెల్లూరి లక్ష్మీనారాయణ,కోలకాని శ్రీనివాసరావు, తుంగ ఆదాం, చాపల నారాయణ, పద్మాల రవీంద్రబాబు, చల్లాల వాసు, జక్కులూరి రంగారావు, జక్కులూరి సాగర్, అరిగల వసంతరావు,తుంగ తంబి తదితరులు పాల్గొన్నారు.

# రంగన్నగూడెంలో వంశీమోహన్ కు అడుగడుగునా బ్రహ్మారథం






హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : బాపులపాడు మండలం, రంగన్నగూడెం, సింగన్నగూడెం గ్రామాలలో శనివారం ఎన్నికల ప్రచార యాత్ర నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు బాణసంచ కాలుస్తూ., మహిళలు మంగళ హారతులు పడుతూ వంశీకి బ్రమ్మరథం పట్టారు. ప్రతి సందుసందులో తిరుగుతూ అందరికీ అభివాదం చేశారు. ముఖ్యమంత్రి జగనన్న బాటలో నడుస్తున్న వంశీ అన్నకు విజయం వరిస్తుందని, గత 20 సంవత్సరాలు గా పేద ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న వంశీ మోహన్ మూడోసారి ముచ్చటగా గన్నవరం ఎమ్మెల్యే గా విజయం సాధిస్తారని పలువురు ప్రజా ప్రతినిధులు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు చూపిస్తున్న అభిమానమే దానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా వంశీ మోహన్ మాట్లాడుతూ మే నెల 13 న జరిగే ఎన్నికలలో మీ పవిత్రమైన ఓటు వేసే విజయం చేకూర్చాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర నాటక రంగం డైరెక్టర్ నక్కా గాంధీ, మండల పార్టీ సమన్వయ కర్త అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ ఎరగొర్ల నాగేష్, జడ్పీటీసీ కొమరవల్లి గంగా భవానీ, పిఎసిఎస్ చైర్మన్ కసుకుర్తి స్వరూపరాణి, శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ తానీషా, చెన్నుబోయిన శివయ్య స్థానిక ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ప్రభుత్వంలో వ్యాపారస్తులకు పెద్దపీట



**-వ్యాపార వర్గాలను ఆదుకోవటంలో జగన్ వైఫల్యం చెందాడు**

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-భవానీపురం ఐరన్ యార్డ్ లో ఎన్నికల ప్రచారం**

**-ఘనస్వాగతం పలికిన అసోసియేషన్ నాయకులు**

విజయవాడ,మేజర్‌న్యూస్: జగన్ దెబ్బకి రాష్ట్రంలోని వ్యాపారస్తులు దివాళ తీసే పరిస్థితి ఏర్పడింది. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పరిపాలనలో వ్యాపార వర్గాలు అధోగతి పాలైనాయి. జగన్ రాష్ట్రానికి నిధులు తీసుకురావటం, వ్యాపార వర్గాలు అవకాశాలు కల్పించటం, రాయితీలు ఇవ్వటం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందాడని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. పశ్చిమనియోజకవర్గం భవానీపురం ఐరన్ యార్డ్ లో శనివారం కేశినేని శివనాథ్ షాప్ టూ షాప్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయవాడ ఐరన్ అండ్ హార్డ్ వేర్ మార్చంట్స్ అసోసియేషన్ సభ్యులు కేశినేని శివనాథ్ కి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఐరన్ యార్డ్ లో పాదయాత్ర చేస్తూ ఎన్డీయే అభ్యర్థుల్ని గెలిపించాలి..చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలంటూ ప్రచారం చేశారు. యార్డ్ లో పనిచేస్తున్న ముఠా కూలీలతో, కార్మికులతో కాసేపు మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అలాగే ముఠా కార్మికులను శాలువతో సన్మానించారు. కొండ ప్రాంతంలో నివసించే వారికి చంద్రబాబు రాగానే ఇళ్ల పట్టాలు ఇవ్వటంతో పాటు రిజిస్ట్రేషన్ సదుపాయం కూడా కలగజేస్తారని చెప్పారు. ఈ ప్రచారంలో శివనాథ్ కి అపూర్వ స్పందన లభించింది. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకి, కమలం గుర్తుకి ఓటు వేస్తామన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్



మాట్లాడుతూ వ్యాపారస్తులు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే వాణిజ్య కేంద్రమైన విజయవాడలో జగన్ అవలంభించిన విధానాల వల్ల ఎంతో మంది వ్యాపారస్తులు రోడ్డున పడ్డారు. వ్యాపారలు లేక సొంత ఆస్తులు అమ్ముకుంటూ వ్యాపారం ఎలా కొనసాగించాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాగానే మారుతుందని తెలియజేశారు. ఈ నియోజకవర్గంలో ఓటర్లు ఒక ఓటు కమలం గుర్తు పై వేసి సుజనా చౌదరిని, మరో ఓటు సైకిల్ గుర్తుపై వేసి తనని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు డూండీ రాకేష్, విజయవాడ ఐరన్ అండ్ హార్డ్ వేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుర్రం రమణయ్య, ఐరన్ యార్డ్ సోసైటీ జనరల్ సెక్రటరీ మోరం దుర్గరావు, మార్చంట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కొనకళ్ల చిన్న, వక్కల గడ్డ శ్రీకాంత్, వక్కలగడ్డ భాస్కరరావు, తుమ్మలకంట శ్రీనివాసులు, కొలిపాకుల రమేష్ బాబు, తిరువీధుల ఆంజనేయులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థులను గెలిపించండి-కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ప్రచారం



టిడిపి ముస్లిం నేతల ఆధ్వర్యంలో జానీ మాస్టర్ కు సన్మానం

చల్లపల్లి మేజర్ న్యూస్:జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థిగా వల్లభనేని బాలసౌరి గెలుపు కాంక్షిస్తూ శనివారం రాత్రి చల్లపల్లిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకుల ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో పూలమాలలు దుశ్యాలవాలతో సత్కరించారు.. అంతరం జానీ మాస్టర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన రెండు ఓట్లు గాజు గ్లాసు గుర్తుపై వేసి.. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు చేసే ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన యువజన నాయకులు మండల వెంకటరావు, జనసేన నాయకులు ఉస్మాన్ షరీఫ్, విమల్ కృష్ణ, టిడిపి నాయకులు మోర్ల రాంబాబు, మమ్మనేని నాని, నిడమానూరు దిలీప్ కుమార్, పరిసే మౌళి, మోర్ల శివకుమార్ మైనార్టీ నాయకులు షేక్. నబీ ఘోరీ, ఇబ్రహీం, పఠాన్ జిలాని, మహమ్మద్ అమీర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలు మానుకో కబాడీ శ్రీను-కాపునాయకులు హెచ్చరిక

విజయవాడ,మేజర్‌న్యూస్:మా నాయకులు బొండా ఉమా మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.విజయవాడ సింగినగర్ లోని ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా తారక రామారావు, ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ ఒక కోటర్ మద్యానికి వెయ్యా 2000 డబ్బులకు రాజకీయ పార్టీల జండాలను మార్చే ఊసరవెల్లిని మరిపిస్తున్న నీచుడు కబాడీ శ్రీను అని ఆరోపించారు.మీరు మీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి పిలిచినప్పుడు బోండా ఉమా గారి మీద ఎలాంటి ఆరోపణలు లేవు, ఎప్పుడైతే మీకు ప్యాకేజీ వచ్చినదో అప్పుడే బొండా ఉమా చేయడం జరిగింది.2014లో మీరు మా నాయకులు బోండా ఉమామహేశ్వరావుతో ఎన్ని పనులు చేయించుకోలేదు ఎంత డబ్బులు తీసుకోలేదు నువ్వు కాదా కబాడీ శ్రీను,నువ్వు చెబితే స్థాయి డబ్బులు పంచే స్థాయి మా నాయకుడిది కాదు.2014లోనూ పంచల 2019లోనూ పంచలేదు 2024 లో కూడా పంచరు, అయినా భారీ మెజారిటీతో గెలిచే నాయకులు మా బొండా.మీరు ఇకనైనా ఉమామహేశ్వరరావు గారికి మీ తప్పులు ఒప్పుకుని ఒప్పుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆలిండియా కాపు ఫెడరేషన్ హెచ్చరిస్తుంది. రాధా రంగా మిత్రమండలి నాయకులు విక్రమ్ నాగు మాట్లాడుతూబీ– ? లివైయస్సార్సీపి ప్రభుత్వం మోసం చేసినది అని అల్లరి అల్లరి చేసి గత రెండు మాసాల క్రితం బోండా ఉమా గారి సమక్షంలో పార్టీలోకి చేరి నేడు చందాల వెల్లంపల్లి శ్రీను దగ్గర నుండి మామూలు రాగానే జెండాను మారుస్తూ అసత్య ప్రచారాలు చేసే కబాడీ శ్రీను నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు లేకుంటే నీకు గుణపాఠం చెప్పటానికి కాపులు అందరూ సిద్ధంగా ఉన్నారు.బీసెంట్ రోడ్డులో చిరు వ్యాపారుల వద్ద నుండి చందాలను వసూలు చేస్తూ చోటామోటా నాయకులు అనుచరులుగా పెట్టుకొని వ్యాపారస్తుల నుండి దందాలు చేసే కబాడీ శ్రీను నువ్వా బొండా ఉమా మహేశ్వరావు గారిని చెన్నుపాటి శ్రీను ని విమర్శించేది నీ స్థాయి ఏంటో ఒక్కసారి వాస్తవముగా నువ్వు ఆలోచించుకోలి.

నిన్నటి వరకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని జగన్ని ప్రజాప్రతినిధులను ఇస్తాను సారముగా బండబూతులు తిడుతూ విమర్శించిన నువ్వు ఈరోజు ఏ నోటితో వారిని పొగుడుతూ ఆ పార్టీకి వత్తాసు పలుకుతున్నావో నీలాంటి ఊసరవెల్లి అయినా పార్టీలను మార్చే నీచ ప్రజాప్రతినిధి వెల్లంపల్లి ని మద్దతు గా మాట్లాడుతున్నావో కాపులందరూ గమనిస్తున్నారు కాపు జాతిలో పుట్టిన నువ్వు అని ముక్తకంఠముతో నీ ముఖం మీద ఉమ్మేస్తున్నారు.

మహానుభావుడు వంగవీటి మోహన రంగారావు అనుచరుడు వి అని చెప్పుకుంటూ వారి కుమారుడు వంగవీటి రాధాకి వ్యతిరేకముగా ప్రవర్తిస్తూ అతని మీద దాడులు చేస్తున్న వెల్లంపల్లి శ్రీనుకు దేవినేని అవినాష్కు మద్దతుగా మాట్లాడటం వారిని గెలిపిస్తాను అని అనడం నీ చేతకాని అసమర్థత మాటలకు ఊసరవల్లి వ్యవహారాలకు నిదర్శనము అని కబాడీ శ్రీను వ్యవహార శైలిపై విరుచుకుపడ్డాడు.గత రెండు మాసాల క్రితం బోండా ఉమ వీరుడు సూరుడు అని ప్రజానాయకుడు అని నాయకత్వములోనే ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుంది అని తిరిగి శాసనసభ్యుడిగా అతనిని గెలిపించుకోవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది అని విలేకరుల సమావేశం నిర్వహించి నియోజకవర్గంలోని కాపులకు ప్రజలకు వివరించడమే కాకుండా నీ నూతన కార్యాలయానికి బోండా ఉమా గారి చేత ప్రారంభించి ఈరోజు ఏ నోటితో బోండా ఉమా గారిని విమర్శిస్తున్నారు, అది నోరా తాటి మట్ట మురికి కాలవ డ్రైనేజలి.



బెల్లంపల్లి శ్రీనుకి నువ్వు ఎంతకు అమ్ముడు పోయావు, బెల్లంపల్లి నిన్ను ఎంతకు కొన్నాడు నియోజకవర్గ ప్రజలకు ముఖ్యముగా కాపులకు నువ్వు... బెల్లంపల్లి తక్షణమే సమాధానం చెప్పకుంటే భారీ మూల్య చెల్లించుకోక తప్పదు.

పైడి శ్రీను కాపునాడు నాయకులు మాట్లాడుతూ లికబాడీ శ్రీను ఏ రోజు ఏ పార్టీలో ఉంటావో ఏ రోజు ఎవరిని విమర్శిస్తారో ఏ రోజు ఎవర్ని పొగుడుతావో నీకైనా తెలుసా నీ మెదడులో చెప్పు పోయింది, నువ్వు ఇంటికి వెళుతున్నావు పక్కింటికి వెళ్తున్నావా నీకే అర్థం కావట్లా జగన్ ఇచ్చినటువంటి చీపు %జీ% బ్రాండ్ మద్యంతో మీ ఇంటికే పోతున్నావు పక్కింటికి పోతున్నావా ఆరోగ్యం పాడైనటువంటి నీకు మేము సమాధానం చెప్పాలా పిచ్చి కబాడీ శ్రీను.34 సంవత్సరాల క్రితం ప్రజల కోసం బలైన అమరజీవి వంగవీటి మోహన రంగా ఆయన పేరును ఈరోజుకి చెప్పుకుంటూ నీకు నువ్వే అనుచరుడువి అంటూ ప్రచారం చేసుకుంటూ చందాలు వసూలు చేసుకుంటూ దందాలు చేస్తూ బ్రతికే బ్రతుకు నీది నువ్వా కాపుల గురించి మాట్లాడేది కాపు సంఘాల పేర్లు చెప్పుకుంటూ ఆ సంఘానికి నువ్వే అధ్యక్షుడిగా ప్రచారం చేసుకుంటూ జీవితాన్ని గడుపుతున్నావు అంటే కాపులందరూ నిన్ను అసహ్యించుకుంటున్నారు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించు తోటి కాపు సోదరులుగా నీ మంచిని కోరుకుంటున్నాం లేకపోతే భవిష్యత్తులో హీణుడివి అవుతావు ఇదే మా హెచ్చరిక.సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్న కాపు నేతలు కాపు అనుబంధ సంఘాల నాయకులు అందరూ ముక్తకంఠంతో బోండా ఉమామహేశ్వరరావు గారికి ఓటును వేసి ఎమ్మెల్యేగా బాధ్యతను తీసుకునేటువంటి ఈ సందర్భంలో ఎందుకు కాపులందరికీ దూరమవుతూ చందాలను వసూలు చేసుకుని బెల్లంపల్లి కి ఏజెంట్గా నాలుగు రోజుల ముచ్చట్ల కోసం వ్యవహరిస్తున్నావు జూన్ 4వ తారీఖు తర్వాత నీ భవిష్యత్తుకుతుందని నీకు హితువు కోరుకుంటూ హెచ్చరిస్తున్నాం.ఐక్య కాపునాడు నాయకులు చలమలశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బోండా ఉమా, చెన్నుపాటి శ్రీనుల గురించి మాట్లాడే స్థాయి నీ ద్వారా వెధవ కాపు కులంలో ఎలా పుట్టావురా చండాలు డా ఒక్కసారి ఆలోచించుకోరా, బ్రతకడం ప్రధానం కాదురా ఎలా జీవించాలి అనేది ప్రధానం రలి.అటు మొన్న కాంగ్రెస్,మొన్న వైసిపి,నిన్న తెలుగుదేశం ఈరోజు మల్ల వైసిపి రేపు ఏ పార్టీలో ఉంటావు రా నీకైనా తెలుసా కబాడీ శ్రీను.నువ్వు డీసెంట్ రోడ్ లో మేనక లాడ్జి దగ్గర కృష్ణలంకలో మహనీయుల పేర్లు కాపు సంఘాల పేర్లు చెప్పుకుంటూ చండాలను వసూలు చేసుకునే జీవితాలను గడిపే నువ్వు ఎదురు వారిని విమర్శించడం మిగిలినటువంటి కాపు సంఘాలను విమర్శించడం బోండా ఉమా గారిని విమర్శించడం చెన్నుపాటి శ్రీనుని విమర్శించడం నీ స్థాయికి తగున.

నువ్వు అమరావతి కాపు సంఘం అధ్యక్షుడు అంటూ ఆ కార్యాలయానికి అద్దె కట్టడానికి నీ వెనకాల ఉన్నటువంటి ఒక్కొక్క కాపు నాయకుడితో అద్దెలను కట్టిస్తూ రాత్రికి నీకు అయ్యే ఎటువంటి వ్యక్తిగత ఖర్చులను వారి మీద వేస్తూ జలసాలు చేసుకుంటూ తిరుగుతుంటే వారే నీకు రోజురోజుకు దూరం అవుతున్నటువంటి సంగతి గుర్తించావా గుర్తించినట్టు నటిస్తూ రోజుకి ఒకడి కోసం నీ మను కూడాను నువ్వు కాపాడుకోవడానికి ఇటువంటి అసత్యాలతో కూడిన నీకు ప్రచారం చేసుకుంటూ ప్రెస్మీట్లు నిర్వహిస్తున్నాం చివరకు నువ్వు పేపర్ ఫుల్ గానే మిగులుతావు తప్ప వాస్తవానికి నిన్ను ఎవ్వరు గుర్తించరు చివరికి కాపులు కూడా గుర్తించరు ఇప్పుడు నువ్వు నమ్ముకుంటున్నటువంటి వెల్లంపల్లి శ్రీను మే 13వ తేదీ తర్వాత నిన్ను వాడుకొని వదిలేసినటువంటి వేస్ట్ సరుకుగా మిగిలిపోతావ్ గుర్తుంచుకో తోటి కాపు నాయకుడిగా నీకు ముందస్తుగా హెచ్చరిస్తున్నాం.ఈ విలేకరుల సమావేశంలో పై వారితో పాటుబీ– శ్రీపాద యాదగిరి,చదరబోయిన రఘు,గాజుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి టిడిపి కార్యాలయానికి తాళం వేసుకోక తప్పదు..

విజయవాడ,,మేజర్‌న్యూస్:విజయవాడ ఎంపీ కేశినేని నాని, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవినేని అవినాష్,8వ డివిజన్ ఇంచార్జ్ యలమంచిలి జయ ప్రకాష్, వైఎస్ఆర్సిపి నేతలు,అభిమానులు గాయత్రీ నగర్,మున్సిపల్ ఎంప్లాయాస్ కాలనీ,ఇజ్రాయిల్ పేట ప్రాంతాలలో 8వ



డివిజన్ లో వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కశినేని నాని మాట్లాడుతూ ఎమ్మెల్యే కాక పోయినా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం నీ ప్రజలకు అవినాష్ చేశారన్నారు. పది సంవత్సరాలుగా అసమర్ధ టిడిపి ఎమ్మెల్యే గా గద్దె రామ్మోహన్ వున్నారని ఆరోపించారు.

ఈ ఎన్నికల తరువాత మంగళగిరి టిడిపి కార్యాలయాన్ని తాళం వేసి పార్టీ నీ బీజేపీ లో కలిపేస్తారు.బిజెపి నుండి ఏమీ హామీ పొందరో చంద్ర బాబు



ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలందరూ విజ్ఞతగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు.దేవినేని అవినాష్ మాట్లాడుతూ టీడీపీ కంచుకోటలో కూడా వైఎస్ఆర్సీపీ కి వస్తున్న మద్దతు పలుకుతున్నారు.కాలనీ ప్రాంతంలో కూడా మౌలిక వసతులు కల్పించడంలో జగన్ ప్రభుత్వం



సఫలమైందని చెప్పారు.

ఈ నియోజకవర్గం లో టిడిపి ఏమి అభివృద్ధి చేయలేదు అని డివిజన్ ప్రజలే చెబుతున్నారన్నారు.వైఎస్ఆర్సీపీ కి ప్రజల దీవెనలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం మమ్ములను గెలిపిస్తాయని దిమావ్యక్తం చేశారు. చంద్రబాబు పవన్ ను చేసిన మోసానికే జనసైనికులు వైఎస్ఆర్సీపీ వైపు ఆకర్షితులు అవుతున్నారు.





# ప్రతి నెల ఇంటి వద్దనే పింఛన్లు అందజేస్తాం

## శ్రీరాం శ్రీదేవి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, మేజర్ న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధాప్య వికలాంగ వితంతు పింఛన్లను ప్రతి నెల రూ.4వేలు చొప్పున లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే పింఛన్లు అందిస్తామని,టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి టఅమ్మాజీఊ హామీ ఇచ్చారు.శనివారం సాయంత్రం జగ్గయ్యపేట పట్టణం 19వ వార్డు 34వ బూత్, 20వ వార్డు నందు ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను నియోజకవర్గ అభివృద్ధికీ శ్రీరాంరాజగోపాల్ టతాతయ్య) చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊను,అలాగే విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)లకు ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# వైసీపీ ప్రభుత్వ విధానాలే ప్రజలకు గుదిబండగా మారాయి

**బొండా సిద్ధార్థ ప్రచారం**

విజయవాడ,,మేజర్‌న్యూస్:సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 60వ డివిజన్ , వాంబె కాలని తెలుగుదేశం పార్టీ డివిజన్ కార్యాలయం వద్ద నుండి సెంట్రల్



నియోజకవర్గ ప్రజలకు ఉమన్న రావాలి,సెంట్రల్ గెలవాలి అంటూ పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా సిద్ధార్థ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వ విధానాలే ప్రజలకు గుదిబండగా





మారాయని సాఫీగా జరిగిపోయే ఇసుకను ఆపి కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులు ఈరోజు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఈ జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్లు ప్రకటిస్తామని చెప్పి నిరుద్యోగులను విద్యార్థులను నిట్టనినువుల మోసగించారు అన్నా క్యాంటీన్ ను ఎత్తివేసి బీద బడుగు బలహీన చిరు వ్యాపారులకు మధ్యాహ్నం



భోజనం లేకుండా చేశారని సమాజంలో అన్ని వ్యవస్థల మీద అందరి వ్యక్తుల మీద అన్ని వర్గాల మీద దెబ్బ కొట్టినది ఈ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం మని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో కంచి ధనశేకర్, బుగాత శ్రీరాములు, మల్లేశ్వరరావు,కోలా దుర్గారావు,బెవారా సూర్య, జనసేన నాయకులు సోమనాథం శ్రీనివాస్,బెనర్జీ, రాము , తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి మేనిఫెస్టో పేదల అభివృద్ధికి బాటలు వేసిన జగన్

**గన్నవరం జడ్పిటీసి అన్నవరపు ఎలిజా బెత్ రాణి**

గన్నవరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : పాతపథకాలు కొనసాగింపు, విస్తరణ పెన్షన్లు 3500 కు పెంపు లాంటి అనేక సంక్షేమ పథకాలు మేని పెస్టో లో పెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గన్నవరం జడ్పిటీసి సభ్యురాలు అన్నావరపు ఎలిజా బెత్ రాణి.ప్రధానంగా రాబోయే కాలంలో ఉపాధి కల్పనే ద్యేయంగా 4 పోర్టు ఫిషింగ్ హార్బర్ ల పూర్తి, వైఎస్ఆర్ చేయూత 45 పై బడ్డ వయస్సు ఉన్న మహిళలకు 75 వేల నుండి లక్షా యాభై వేలకు పెంపు , వైఎస్ఆర్ కాపు నేస్తం 60 వేల నుండి.లక్షా 20 వేలకు పెంపు, ఓబీసీ నేస్తం లక్షా 20 వేలకు పెంపుఅమ్మఒడి 15 వేల నుండి 17 వేలకు పెంపు..75 శాతం హాజరు మస్ట్ వైఎస్ఆర్ 0 వడ్డీ రుణాల క్రింద పొదుపు సంస్థలకు ఐదేళ్ళ కు గాను 3 లక్షల రూపాయలు, కళ్యాణ మస్తు షాదే తోఫా కొనసాగింపు 10%ష్ట్ర% పాస్ అవ్వాలి. పేదలకు ఇళ్ల పట్టాలు కొనసాగింపు,పట్టణ గృహ నిర్మాణ పథకం క్రింద ప్రతీ ఏటా వెయ్యి కోట్లు కేటాయింపు, పట్టణాల లో ఉండే మధ్యతరగతి ప్రజల కోసం ఈ పథకంపెన్షన్ ల పెంపు, 3500 కుజనవరి 2028 లో 250..2029 లో.250 పెంచుటం రైతు భరోసా 13500 నుండి 16000 వేలకు పెంపు ప్రతీ సంవత్సరం మూడు దఫాల్లో (8000o4000o4000) రైతులకు



పంట రుణాలు కొనసాగుతాయి. వైఎస్ఆర్ భీమా క్రింద ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు అండగా ఉంటాం అని హామీ ఇవ్వడంమత్స్య కార భరోసా వాహన మిత్ర కొనసాగుతాయి అని చేర్చటం, స్వయం ఉపాధి పథకాన్ని కొనసాగిస్తూ వాహన మిత్ర ను సొంత టిప్పరు సొంత లారీ నడిపే వాళ్ళకి కూడా విస్తరిస్తాం..ఎవరైనా ప్రమాదాల్లో చనిపోతే 10 లక్షల భీమా కలిగిస్తాం చేర్చటం. లాయర్ల కు లా నేస్తం కొనసాగింపు కొత్త లాయర్లకు మూడేళ్లు కే వర్తించే పథకం చేనేత నేస్తం కొనసాగింపు అప్కో బకాయిలు చెల్లించటం ఈ దఫా కూడా కొనసాగిస్తాం చెప్పటం స్కిల్ హబ్ ల కొనసాగింపు లాంటివి అనేకం అమలు చేసేవే పొందు పరిచారు అని అన్నారు ఈ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేద ప్రజలకు ఎంతో దోహదం చేస్తుంది అని ఆమే అన్నారు.

### ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ అభ్యంతరాలపై, ఆధారాలు చూపాలంటూ

# గుడివాడ ఆర్వో నోటీసులపై స్పందించిన టిడిపి నేతలు

- మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరించిన పత్రాన్ని ఆర్వోకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత తులసి బాబు
- వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి, పిచ్చిపిచ్చి వాగుడులు వాగితే సమాధానం కూడా అదే స్థాయిలో ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరిక

గుడివాడ, మేజర్ న్యూస్:ఎమ్మెల్యే కొడాలి నాని నామినేషన్ అభ్యంతరాలపై, ఆధారాలు చూపాలంటూ గుడివాడ ఆర్వో నోటీసులపై టిడిపి నేతలు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ ధ్రువీకరించిన పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత తులసి బాబు శనివారం ఆర్వోకు అందజేశారు. వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని , పిచ్చిపిచ్చి వాగుడులు వాగితే సమాధానం కూడా అదే స్థాయిలో ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరిక చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ

సాక్షాత్తు గుడివాడ మున్సిపల్ కమిషనర్ ధ్రువకరించిన పత్రాన్ని ఆర్వోకు అందజేసినా తోసిపుచ్చారన్నారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో, ఆధారాలు చూపాలని మాకు నోటీసులు ఇచ్చారు. నిన్న స్కృటీనీలో ఆర్వోకు ఇచ్చిన ఆధారాలనే నేడు తిరిగి అందజేశామన్నారు. కేవలం ఎమ్మెల్యే కొడాలి నాని ప్రలోభాలకు లొంగి, తమ అభ్యంతరాలను ఆర్వో పరిగణలోకి తీసుకోలేదని రావి ఆరోపించారు. ఆధారాలు చూపాలని మాకు నోటీసు ఇచ్చారంటే దాని అర్థం తప్పు జరిగినట్లు కాదా అని రావి ప్రశ్నించారు. వైసిపి నేతలు ఇప్పుడెం మాట్లాడుతారని, విజ్ఞత ఉండ బట్టే నిబంధనల ప్రకారం వ్యవహరించామన్నారు. స్క్రూట్ ని వ్యవహారం మీ ఆత్మ సాక్షికి వదులేస్తున్నాం, మీరు ఎంత దిగజారారో అర్థం అవుతుందన్నారు. 20ఏళ్ల పాటు గుడివాడను సర్వ నాశనం చేసారు. నీ దరిద్రాన్ని వదిలించుకోవడానికి, గుడివాడ ప్రజలు సిద్ధంగా ఉన్నారని రావి పేర్కొన్నారు. కొడాలి నాని నామినేషన్ పై పూర్తి ఆధారాలతో తాము అభ్యంతరం వ్యక్తం చేసిన ఆర్వో స్పందించలేదన్నారు. పైగా గేటవుట్ అంటూ దురుసుగా మాట్లాడటమే కాకుండా కేసు పెడతా అంటూ ఆర్వో తమని బెదిరించినట్టు రావి పేర్కొన్నారు. తమనె బెదిరిస్తున్న అధికారులు, ఇక సామాన్య ప్రజల విషయంలో ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు. గుడివాడలో




ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అంటూ ఎన్నికల సంఘ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు రావి చెప్పారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని మాకు రక్షణ కల్పించాలన్నారు. టిడిపి నేత తులసి బాబు మాట్లాడుతూ ఆర్వో ఇచ్చిన నోటీసులకు స్పందించి ఆధారాలు ఇచ్చామని, హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ కూడా దాఖలు చేసినట్టు చెప్పారు. తమకు ఎన్నికల నిబంధనలు తెలుసని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఆర్వో అధికారులను వినియోగించుకుని, చేసిన మోసాన్ని కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మీరు అంతా కరెక్ట్ అయితే, ఆధారాలు చూపమని మాకు నోటీసులు ఎందుకు ఇస్తారన్నారు. 8వ తరగతి చదివిన మీకే అంత అవగాహన ఉంటే, గ్రాడ్యుయేట్లు చదివిన మాకెంత తెలిసి ఉండాలన్నారు. పెద్దలు అని గౌరవంతో మాట్లాడుతున్నానని-పరుష పదజాలంతో మాట్లాడటం మాకు తెలుసని -మీ కంటే దారుణంగా మాట్లాడగలమన్నారు. 10ఏళ్ల పాటు పార్టీలో ఉన్న మీకు ఏం చేశారు-ఎమ్మెల్సీ ఇస్తామంటే వద్దని అడ్డుకుంది ఎవరు. కనీసం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సభ్యుడుగా అయిన అవకాశం ఇచ్చారా-జనం రక్తం పిలుస్తూ పది రూపాయలు వడ్డీలకు అప్పులు ఇచ్చే కీర్తిను కమిటీ సభ్యుడిగా చేశారు. గుడివాడలో మట్టి మాఫియా, ఇసుక దోపిడి, జూదశాలలు, బెట్టింగ్ ముఠాలకు కేరాఫ్ అడ్రస్ కొడాలి నాని. పేకాటలో నీ తమ్ముడు దొరికితే, ఓ పోలీస్ అధికారితో మాట్లాడి బయటికి తెచ్చుకున్నది వాస్తవం కాదా, మాపై అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. మేము కట్టుకునే బట్టా నుండి తినే తిండి వరకూ పన్నులు చెల్లిస్తున్నాం, మా సంపాదనలో 42శాతం పన్నులు కడుతున్నామన్నారు. నువ్వు తిరిగే కార్లు ఎవరి పెర్ల మీద ఉన్నాయో చెప్ప గలవా - నీ బెంజ్ గారు ఎలా కొన్నావ్. మేము కష్టపడి సంపాదించిన డబ్బును ఖర్చు పెడుతున్నాం, సాఫ్ట్వేర్ కంపెనీ ఏర్పాటుచేసి ఎందరికో ఉద్యోగాలు ఇచ్చాం. నువ్వు ఏం చేసే డబ్బు సంపాదిస్తున్నావ్, ఐదు కార్లు వేసుకొని ఎలా తిరుగుతున్నావ్, ఆ డబ్బంతా ఎక్కడి నుంచి వచ్చింది.

ఎన్నికల అఫీడవిట్ లో ఆస్తుల వివరాలు కూడా చెప్పుకోలేని పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే మా స్పందన కూడా అదే స్థాయిలో ఉంటుందని, నీ బినామీ క్వారీ వ్యాపారాలన్ని మాకు తెలుసని ఎమ్మెల్యేను ఉద్దేశించి మాట్లాడారు. ఖమ్మంలోని వెంకట దుర్గ కన్స్ట్రక్షన్ క్వారిలో ఏం చేస్తున్నావో అన్ని వివరాలు మాకు తెలుసని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని తులసి ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులకు హితవు పలికారు.

# గన్నవరంలో వైసీపీకి భారీ షాక్

## యార్లగడ్డ సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరిన ప్రముఖులు

గన్నవరం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ అధికార పార్టీ నుంచి పెద్ద ఎత్తున వలసలు టీడీపీకి కొనసాగుతున్నాయి. ఇప్పటికే వైసీపీ కీలక నేతలు చాలా వరకూ గట్టు దాటేశారు. ఇప్పుడు కింది స్థాయి నేతల వంతు వచ్చేసింది. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా వరుసబెట్టి టీడీపీలో చేరుతున్నారు. సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం తప్ప అభివృద్ధి తెలియని జగన్ ప్రభుత్వం ఈసారి కుప్పకూలడం ఖాయమని భావిస్తున్న నేతలంతా ఆ పార్టీకి దూరమవుతున్నారు.

ఈ క్రమంలో గన్నవరం నియోజకవర్గ వైసీపీ కీలకనేతలు చిన్నాల లక్ష్మీనారాయణ (చిన్నా), ప్రముఖ న్యాయవాది సోమశేఖర్, చౌటుపల్లి వినోద్, పూసడపు రామకృష్ణ, కంచర్ల ప్రకాష్, పదకొండు మంది వాలంటీర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గన్నవరంలోని ఓ కల్యాణ



మండపంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

వీరి ఆద్వర్యంలో గన్నవరం నియోజకవర్గ నలువైపుల నుంచి దాదాపు 3000 మంది కార్యకర్తలు, సామాన్య ప్రజలు కేసరపల్లి, గన్నవరం, అజ్జంపూడి, చిక్కవరం, పెద్ద ఆవుటపల్లి, ఆరుగొలను, కానుమోలు, హనుమాన్ జంక్షన్, చిరివాడ, పెరికీడు, తదితర గ్రామాల నుండి పెద్దఎత్తున ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందినవారు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. సీనీయర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు సమీప బంధువు, ముఖ్య అనుచరుడు అయిన చిన్నాల లక్ష్మీనారాయణ పార్టీ వీడటంతో వైసీపీకి గట్టి షాక్ తగిలినట్లైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గంలో గ్రామగ్రామాన పార్టీ నిర్మాణం చేయటంలో డాక్టర్ దుట్టా ముఖ్య అనుచరుడుగా చిన్నాల లక్ష్మీనారాయణ కీలకపాత్ర పోషించారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గన్నవరం నియోజకవర్గ పోలింగ్ బూత్ కమిటీలకు కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. టీడీపీ నుంచి గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వైసీపీలోకి చేరటం, ఆ తదనాంతరం పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో విసుగు చెందిన లక్ష్మీనారాయణ చివరికి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. చిన్నా చేరికతో డాక్టర్ దుట్టా వర్గం దాదాపుగా యార్లగడ్డ వైపుకు చేరినట్లైంది.

### యార్లగడ్డ గెలుపు ఖాయం:

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు భారీ మెజార్టీతో గెలవటం ఖాయమని ఆ పార్టీలో చేరిన ప్రముఖ న్యాయవాది



సోమశేఖర్, చిన్నాల లక్ష్మీనారాయణ అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు గన్నవరం నియోజకవర్గ ప్రజలకు తప్పకుండా గుణపాఠం చెబుతారనన్నారు. నిజమైన వైసీపీ శ్రేణులంతా ఐదేళ్లుగా వల్లభనేని వంశీ తీరుతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తన శక్తివంచన లేకుండా యార్లగడ్డ వెంకట్రావు గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, కొనకళ్ళ బుల్లయ్య, చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల బోసు, దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయికళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, మేడేపల్లి రమ, గూడపాటి తులసీ మోహన్, పొట్లూరి బసవరావు, జూపల్లి సురేష్, బేతాళ ప్రమీలరాణి, కంభంపాటి కోటేశ్వరరావు, మూల్పూరి వెంకటరత్నం, కోయా రాఘవరావు, చుంటుగుంట బాలు, కడియం ప్రేమ్ కుమార్, ఇంటి రాజేష్, కొమ్మూరి శ్రీను, పొనుకుమాటి బన్ను, వంపుగడ్డ నిఖిల్, బాపట్ల కిరణ్ కుమార్, బోడపాటి రవి, మండవ రమ్యకృష్ణ, కాటూరు విజయ్ భాస్కర్, తుమ్మల బ్రహ్మం మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడివాడ 15వవార్డులో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం



## –మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యాలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి ఇంటింటి ప్రచారం

గుడివాడ, మేజర్ న్యూస్:గుడివాడ 15వవార్డులో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము శనివారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యాలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టో అమలు అయితే ప్రజలకు కలిగే ప్రయోజనాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. వీధి వీధినా మంగళ హారతులతో మహిళలు, పూలమాలలతో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ జగన్ మాట తప్పాడు–మడమ తిప్పాడన్నారు.

టిడ్కో ఫ్లాట్ల రుణాలు రద్దు చేస్తాం అని ప్రగల్భాలు పలికారు – మ్యానిఫెస్టోలో ఆ ఊసే లేదన్నారు.ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం కొల్లగొట్టి రూ. 8 లక్షల కోట్లు లూటీ చేసి.. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ. 8 లక్షల భారం మోపారు. అధినేత రాష్ట్రాన్ని దోచుకుంటే – సామంతుడు గుడివాడను మింగేస్తున్నాడు. సిఎం కోటరీను తలదన్నేలా, గుడివాడలో ఎంఎల్ఏ అనుచరులు దోచుకుంటున్నారు. ఐదేళ్లుగా గుడివాడ అని రంగాల్లో వెనుకబడింది. ప్రజా సమస్యల పరిష్కారంకంటే – దోపిడియో ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే వారి అనుచరులకు ముఖ్యం. కనీసం త్రాగునీరు అందించుకోలేని వ్యక్తి మనకు అవసరమా. ఈ ప్రభుత్వంలో ఉద్యోగస్తులు హ్యాపీగా లేరు వ్యాపారస్తులు హ్యాపీగా లేరు,ఉపాధి అవకాశాలు లేవు, నిర్మాణరంగం కుదేలు అయిపోయింది. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచే పరిస్థితి వచ్చిందంటే ఎంత ఎంత దౌర్భాగ్యం. అభివృద్ధి లేదు,ప్రభుత్వం పరిశ్రమలు తీసుకురాలేక పోవడంతో రాష్ట్రం దివాలా తీసే పరిస్థితికి వచ్చింది. చంద్రబాబు నాయుడు వస్తే తప్ప ఈ రాష్ట్రం ముందుకెళ్లే పరిస్థితి లేదు. రాబోయే కాలంలో రాష్ట్రంలో గుడివాడలో తెలుగుదేశం పార్టీ రావడం ఖాయం,తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం. టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# కనకదుర్గ ఆలయం, టిటిడి అక్రమాలపై ఎంక్వైయిరీ చేయిస్తాం



**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**-వెస్ట్ నియోజకవర్గ బ్రాహ్మణులతో ఆత్మీయ సదస్సు**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశినేని శివనాథ్**

విజయవాడ,మేజర్ న్యూస్: జగన్ ప్రభుత్వంలో దేవదాయశాఖ మంత్రిగా పనిచేసిన విజయవాడ వ్యక్తి దుర్గ గుడి లో చాలా అక్రమాలకు పాల్పడ్డాడు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా చాలా దారుణాలు దోపిడి జరుగుతోంది.అధికారంలోకి వచ్చాక ఈ అక్రమాలపై ఎంక్వైయిరీ వేయించి...దోషులకు శిక్షపడేలా చూస్తామని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో భవానీపురం ఎస్ కన్వేన్షన్ ఫంక్షన్ హాల్ లో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ హాజరైయ్యారు. కేశినేని శివనాథ్ కి బ్రాహ్మణ సంఘ నాయకులు తొమ్మిది అంశాలతో కూడిన అభ్యర్థన ప్రతం అందజేశారు ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఆలయాలపై చాలా దాడులు జరిగాయి. కానీ ఏ నాయకుడు వాటిని ఖండించలేదన్నారు. బ్రాహ్మణులు చాలా తెలివైన వారు, విజ్ఞానవంతులు. తల్లిదండ్రుల తర్వాత నమస్కరించేది మీకే అన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి కేంద్రమంత్రిగా చేసిన సుజనా చౌదరి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయటం అదృష్టం. అన్ని సమయాల్లో సనాతన ధర్మం గెలవాలి. ఈ నియోజవర్గానికి నారా భువనేశ్వరిని తీసుకువస్తానని కేశినేని శివనాథ్ మాట ఇచ్చారు. ఈ కార్య క్రమంలో కప్పగంతుల శివప్రసాద్, బుచ్చి రామ్ ప్రసాద్ , అంబటిపూడి హైమవరప్రసాద్, పొన్నపల్లి గణపతి శాస్త్రి,,లంకా శివనాందశర్మ, యనమండ మల్లయ్య శాస్త్రి , మొక్కపాటి శ్రీనివాస్, అవధాని పల్లి శివ పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష పథకాలను సద్వినియోగం చేసుకోవాలి-ఎస్ఎస్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.రాములు నాయక్

చల్లపల్లి, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్:: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సమగ్ర శిక్ష అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కె.రాములు నాయక్ అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కృష్ణాజిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం శనివారం స్థానిక విజయ పబ్లిక్ స్కూల్లో జరిగింది. క్యాంపు ప్రారంభించిన రాములు నాయక్ మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ క్యాంపులు, హెూమ్ బేస్డ్ విద్య, డిజిటల్ విద్యలో భాగంగా ట్యాబ్లు పంపిణీ, ఉచిత ఉపకరణాల పంపిణీ, వివిధ రకాల అల వెన్నులు రాయితీలు అందిస్తున్నామనీ, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చల్లపల్లి, అవనిగడ్డ, ఘంటసాల, మోపిదేవి, నాగాయలంక, కోడూరు మండలాల విద్యాసంస్థల్లో ఒకటవ తరగతి నుంచీ ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న దాదాపు 100 మంది దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనగా, వైద్యులు నిర్ధారణ పరీక్షలు చేసి వారికి అవసరమైన ఉపకరణాలను నిర్ధారించారు. ఈ ఉచిత ఉపక రణాలను ప్రభుత్వం సరపరా చేసిన వెంటనే విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎమ్యీవో పి.వెంకటేశ్వరరావు, సెక్టోరల్ అధికారి ఎస్. రాంబాబు, డాక్టర్ ఎం. జయకుమార్, డాక్టర్ బి.నాగజ్యోతి, డాక్టర్ జి.శైలేంద్రకుమార్, డాక్టర్ బి. అవినాష్, డాక్టర్ కె.విజయరావు, డాక్టర్ జె.శ్యామ్బాబు, ప్రిన్సిపాల్ నాగళ్ల భీమారావు, జిల్లా సెక్టోరల్ అధికారులు కె.ఏడు కొండలు, ఆర్.శ్యామసుందర్, టి.నగేష్, టి.రమేష్, జి. సీతా మహా లక్ష్మి, ఫిజియోథెరపిస్టులు, ఉపాధ్యా యులు, ఐఈఆర్పీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 15 రోజుల్లో ప్రజా ప్రభుత్వం రాబోతుంది..

**-ఎవరు ఏమి చేయలేరు.**
**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-ఈస్ట్ లో వైసిపికి షాక్..**
**-వైసిపి వీడి టిడిపిలో చేరిన వంద మంది నాయకులు, కార్యకర్తలు**
**-పార్టీలోకి ఆహ్వానించిన కేశినేని శివనాథ్**
**-మే1న ఇంటివద్దకే పెన్షన్ లు ఇవ్వాలని డిమాండ్**

విజయవాడ, మేజర్ న్యూస్: ఏప్రిల్ నెలలో కావాలనే పించన్లు కావాలనే జాప్యం చేసిన జగన్..మే నెలలో ఒకటవ తేదీ ఇంటివద్దకే పించన్లు పంపిణీ చేయకపోతే జగన్ బాధ్యత వహించాలి. చంద్రబాబు అధికారంలో రాగానే



ప్రతి నెల ఒకటో తేదీ నాలుగు వేల రూపాయలు పించన్లు పంపిణీ చేస్తాడని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం 17వ డివిజన్ తారకరామనగర్ లో గద్దె రామ్మోహన్ నేతృత్వంలో వైసిపి నుంచి టిడిపిలోకి పిల్లా సాగర్ ఆధ్వర్యంలో ఆయనకుటుంబ సభ్యులు,



అభిమానులు, ఫ్రెండ్ సర్కిల్ దాదాపు మంది జాయిన్ అయ్యారు. వీరందరికి కేశినేని శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాత్ మాట్లాడుతూ జగన్ కి ఓడిపోతానని ముందే తెలుసు..అందుకే మార్చినెలలో దాదాపు 13 వేల కోట్లు తన బినామీ కాంట్రాక్టర్లకు దోచిపెట్టి రాష్ట్ర ఖజనా ఖాళీ చేశాడు. అందుకే ఏప్రిల్ నెలలో ఫించన్లు ఇవ్వటానికి ఆలస్యం అయింది..దానికి సాకుగా టిడిపి వల్ల ఆలస్యం అయిందంటూ బురద జల్లే ప్రయత్నం చేశాడని చెప్పారు. ఆ విషయంలో కూడా అవ్వా తాతలు పెన్షన్లకు సచివాలయాలకు వచ్చి..ఎండ కారణంగా చనిపోతే శవరాజకీయం చేసి లబ్ధి పొందాలని చూసిన దుర్మార్గుడన్నారు. ప్రతిపక్షాలు నిలదీసిన తర్వాతే కాస్త ఆలస్యంగా ఏప్రిల్ నెలలో పించన్లు ఇచ్చాడు. మే నెలలో ఒకటో తారీఖున అవ్వతాతలకు ఇంటి దగ్గరకే పించన్లు అందించే ఏర్పాట్లు జగన్ చేయాలని డిమాండ్ చేశారు.

ఇక తూర్పు నియోజకవర్గం చాలా మంది భయభ్రాంతులకి గురిచేయాలని ప్రయత్నిస్తున్నారు. వారి ఆటల సాగవు. రాష్ట్రం ఎన్నికల కమిషన్ కంట్రోల్ లోకి వెళ్లిపోయింది. మరో పదిహేను రోజుల్లో ప్రజా ప్రభుత్వం రాబోతుంది. జూన్ 4వ తేదీ తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఎవరు ఏమి చేయలేరు.ఉడత బెదిరింపులకి భయపడేది లేదు. కృష్ణనదికి రిటైనింగ్ వాల్ నిర్మాణం గద్దె హయంలో జరిగింది. ఇప్పుడు కొంతమంది కొత్త కథలు చెబుతున్నారు ప్రజలు వాటిని నమ్మటానికి సిద్దంగా లేరు. ఇక ఈ డివిజన్ లో డెనియల్ లేని లోటు తీర్చలేనిది వారి కుటుంబానికి గద్దె రామ్మోహన్ , తను ఎప్పుడు అండగా ఉండి న్యాయం చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా సమన్వయ కర్త అమ్మిశెట్టి వాసు, తూర్పు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పోతం శెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా, అభివృద్ధే ధ్యేయం: యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : ప్రజలను దోచుకోవటానికి, వేధించటానికి తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు మేలు చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. తనకు ఒక అవకాశం ఇచ్చి గన్నవరం ఎమ్మెల్యే గెలిపిస్తే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా



పనిచేస్తానని పేర్కొన్నారు. బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో శనివారం సాయంత్రం ఎన్డీయే కూటమి అభ్యర్థులైన యార్లగడ్డ వెంకట్రావు, పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీలు ఇస్తూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి భుజంపై చేయి వేసి నేనున్నానని భరోసానిస్తూ సాగిన ఈ కార్యక్రమంలో వెంకట్రావ్ మాట్లాడుతూ అంపాపురం గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని దీని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటిని అందించడం తన కర్తవ్యం అన్నారు. పోలవరం కాలువ నీటిని ఏలూరు కాల్వకు మళ్ళింపు పథకం ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాన్ని పూర్తి చేసి డెల్టా గ్రామాల్లో సాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, ఈ ప్రాంత అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యార్లగడ్డ తెలిపారు. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగ సమస్య అధికమైందని దీని నివారించాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని తెలిపారు. అభివృద్ధి పరంగా, పారిశ్రామిక పరంగానూ వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని ముందుకు నడిపించే సత్తా కేవలం చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని, ఈ విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించి తెలుగు దేశానికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గానికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనకు, బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలసౌరికి గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వెంకట్రావ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బందరు ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ బందరు పోర్ట్ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తెచ్చి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పోర్టులవల్లే మద్రాస్, వైజాగ్ లు అభివృద్ధి చెందాయని పోర్టులద్వారా నిరృద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. బందరు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అంపాపురంలో చెరువును బాగుచేసి తాగునీటిని అందిస్తామని, మల్లవల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. 15రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే కుటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం గ్రామానికి వచ్చిన యార్లగడ్డకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి రమేష్ బాబు, కొనకళ్ళ బుల్లయ్య, చిరుమామిళ్ళ సూర్యం, బచ్చుల బోసు, దయాల రాజేశ్వరరావు, సూరెడ్డి బెనర్జీ, బొడ్డపాటి నాగ రాజు,గుండపనేని ఉమా వరప్రసాద్,మూల్పూరి సాయి కళ్యాణి, వేగిరెడ్డి పాపారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, పుట్టా సురేష్, మొవ్వ వెంకటేశ్వరరావు, కలపాల సూర్యనారాయణ, మొవ్వ వేణుగోపాల్, సుజాత, మండవ రమ్యకృష్ణ, కాటూరు విజయ్ భాస్కర్, తుమ్మల బ్రహ్మం, చలసాని శ్రీనివాసరావు, వంపుగాని చిన్ని ,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమికి 92.5 పర్సెంట్ ఓటు వేయబోయేది ఆర్యవైశ్యసామాజికవర్గం



**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్**
**-ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తులతో ఆత్మీయ సమావేశం**
**-వ్యాపారస్తులకి టిడిపి అండదండ**

విజయవాడ : రాష్ట్రంలో అన్ని వర్గాలు, ప్రజలతో పాటు ఆర్యవైశ్య సామాజిక వర్గం కూడా మోసపోయింది. గత ఐదేళ్లుగా వ్యాపారాలు లేక చాలా ఇబ్బందులుపడుతున్నారు. టిడిపి స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆర్యవైశ్యలకు తెలుగుదేశంపార్టీ సపోర్ట్ గానే నిలిచింది. తెలుగుదేశం హయంలోనే కృష్ణవేణి క్లాత్ మార్కెట్, వస్త్రలత, గొల్లపూడి ఐరన్ యార్డ్ ఏర్పడ్డాయని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పున్నమి ఘాట్ వద్ద ఓలివ్ హోటల్ లో ఆర్యవైశ్య చిరు వ్యాపారస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని శివనాథ్ , పశ్చిమనియెజక వర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొన్ని సర్వేల ప్రకారం ఆర్యవైశ్య సామాజిక వర్గం దాదాపు 92.5 పర్సెంట్ ఎన్డీయే కూటమిని గెలిపించేందుకు సిద్దంగా వున్నారని తెలిపారు. ఆర్యవైశ్యలు ఏటువుంటే వారిదే రాజ్యం. ప్రశాంతతకి మారు పేరు మీరు. మీ వ్యాపారాలు బాగుంటేనే రాష్ట్రం ఆనందంగా పచ్చగా వుంటుంది. మనీ రోటేషన్ జరుగుతోంది. మీరు ఇబ్బందుల్లో వుంటే ట్యాక్స్ చెల్లించే వారు లేక రాష్ట్రం ఇప్పుడు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో రాగానే మీకు జె ట్యాక్స్, వి ట్యాక్స్ కట్టే పని వుండదన్నారు. అలాంటి ట్యాక్స్ తాము వసూలు చేయమని స్పష్టం చేశారు. సుజనా చౌదరి కి అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో మంచి పట్టు వుంది. రెండు వైపుల నిధులు తీసుకురాగల సమర్ధులు, పశ్చిమ నియోజకవర్గంతో పాటు, వ్యాపారస్తుల అభివృద్ది గురించి ఆలోచిస్తారని తెలియజేశారు. ఆర్యవైశ్యల్లో ఓటింగ్ శాతం తక్కువ. బూత్ వచ్చి మీరందరూ ఓటు వేయాలి. అలాగే మీ తోటి వారికి చెప్పి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, తనకి సైకిల్ గుర్తుపై ఓటు వేయించి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అంబికా కృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజేష్, వి.వి.కె. నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, కె.ఎల్.వి.నతీష్ కుమార్, పొలిశెట్టి లక్ష్మీనారాయణ, వజ్రపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.